
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రాజన్న సిరిసిల్ల

జిల్లా వార్తలు


5★★★

బుధవారం 21 ఫిబ్రవరి 2024

రాజన్న హుండీ ఆదాయం
రూ.కోటి 77 లక్షలు

7లో..

బద్ది పోచమ్మ ఆలయంలో
భక్తుల రద్దీ



ఇల్లంతకుంట మండల కేంద్రంలో సమ్మక్క, సారలమ్మ గద్దెలు

ఓబులాపూర్‌లో జాతర ఏర్పాట్లు

మహా జాతరకు సర్వం సిద్ధం

- జిల్లాలో తొమ్మిది చోట్ల సమ్మక్క, సారలమ్మ జాతరకు ఏర్పాట్లు
- ఇప్పటికే మేడారం మహాజాతరకు తరలిన భక్తులు
- వేములవాడ రాజన్నకు తొలిమొక్కులు
- నేటి నుంచి 24 వరకు వేడుకలు

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

అమ్మల ఆగమనానికి సమయం ఆసన్నమైంది. ఆసియాలోనే అతిపెద్దది మేడారం సమ్మకసారలమ్మ మహాజాతర. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర కొనసాగనుంది. ఈ తరుణంలోనే జిల్లాలోని పలు ప్రాంతాల్లోనూ సమ్మక్కసారలమ్మ జాతర నిర్వ హిస్తారు. రెండేళ్లకోసారి వచ్చే జాతరకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. బుధవారం నుంచి జిల్లాలోని తొమ్మిది చోట్ల సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే సమ్మక్క, సారలమ్మ జాతర సందడి కొనసాగుతోంది. నెల రోజులుగా భక్తులు ముందస్తు దర్శనాలకు మేడారం వెళ్లి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వేములవాడ రాజన్నకు తొలిమొక్కులు చెల్లిస్తున్నారు. శివసత్తుల పూనకాలు, నిలువెత్తు బంగారంతో భక్తుల సందడి కొనసాగుతోంది. రేండేళ్లకోసారి సమ్మక్క సారలమ్మలకు దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జిల్లాలోనూ సమ్మక్క, సారలమ్మ జాతర నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ఆరు గ్రామాల్లో మినీ మేడారంలాగా మారనున్నాయి. తొలి మొక్కును వేములవాడ రాజరాజేశ్వరస్వామికి చెల్లించుకొని వనదేవతల దర్శనానికి మేడారం దారిపడుతున్నారు. దీంతో వేములవాడ దేవస్థానానికి 45 రోజులుగా భారీగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దేవాలయానికి హుండీ ఆదాయం సమకూరుతోంది. మేడారం భక్తుల మొక్కులతో రూ.15 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా నిలుస్తున్న మేడారం సమ్మక్కసారలమ్మను దర్శించుకునే ముందు వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. దీంతో భక్తులు సమ్మక్క, సారలమ్మ కంటే ముందు రోజుల్లోనే వేములవాడకు వచ్చి రాజన్నకు కోడెమొక్కులు, తలనీలాలు సమర్పించుకుంటారు. బద్దిపోచమ్మకు ఒడిబియ్యం, బోనం, వంటి మొక్కులను చెల్లించుకుంటారు. దీంతో వేములవాడ సమ్మక్క, సారలమ్మ ముందు రోజుల్లోనే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. శివరాత్రి రోజుల్లో తక్కువ జనం ఉండడం విశేషం. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మేడారం జాతర సిరిసిల్ల వేములవాడ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. మేడారం వరకు వెళ్లలేని భక్తుల కోసం జిల్లాలో ఆరు చోట్ల సమ్మక్క సారలమ్మ జాతర కొనసాగనుంది. ఇందుకోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని తంగళ్లపల్లి మండలం ఒబులాపూర్, మండెపల్లి, కోనరావుపేట మండలం శివంగళపల్లి, వీర్నపల్లి మండలం శాంతినగర్ భానోతులు గిరిజన తండా, బాబాయ్ చెరువుతండా, ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట, వంతడ్పుల, కందికట్కూర్, ముస్తాబాద్ మండల కేంద్రాలతోపాటు ఈ సారి కొత్తగా పలుచోట్ల సమ్మక్క సారలమ్మ జాతరను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మేడారం జాతర తరహాలోనే నెల 21న సారలమ్మను, 22న సమ్మక్కను గద్దెలకు తీసుకరావడం, 23న మొక్కులు చెల్లించుకోవడం, 24న తిరిగి వన ప్రవేశం కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లాలోని గద్దెల వద్ద కూడా లక్ష మంది వరకు మొక్కులు చెల్లించుకోనున్నారు. నిలువెత్తు బంగారంగా భావించే బెల్లం ఎదురుకోళ్లతో పూజలు నిర్వహిస్తారు. జాతరలకు జిల్లాలోని భక్తులతోపాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకోనున్నారు.

● వనదేవతల మొక్కులే ప్రత్యేకం

మేడారం సమ్మక్క సారలమ్మకు ప్రధానంగా సంతానం కోసం మొక్కులు చెల్లించుకోవడం ప్రధానంగా కనిపిస్తుంది. సంతానం కలగాలని నిష్టతో కొబ్బరి కాయతో పూజలు జరిపి ముడుపు కడతారు. గద్దెల వద్ద శాష్టాంగ నమస్కారాలు చేస్తుంటే గద్దెలపైకి వెళ్లేటప్పుడు పూజారులు వీరిపై దాటుకుంటూ వెళ్లడం ఆచారం. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద కోళ్లను ఎగురవేస్తూ ఎదురుకోళ్లను జరుపుతారు. గుర్రపు ముఖం ఆకృతిలో ఉండే లక్ష్మీదేవరకు పూజలు చేస్తారు. జంపన్నవాగులో పూజలు చేయడమే కాకుండా శివసత్తులు వీరకోళను పట్టుకొని భక్తులను కొట్టడం మొక్కుగా భావిస్తారు. అన్నింటికంటే ముఖ్యంగా కోరికలు నెరవేరిన వారు నిలువెత్తు తెల్లబెల్లాన్ని బంగారంగా భావించి అమ్మవారికి సమర్పిస్తారు. వనదేవతలను తమ ఇంటి ఆడపడచులుగా భావించి ఒడిబియ్యం సమర్పించుకుంటారు. గద్దెల సమీపంలో తొట్టెలు కడతారు. గొర్రెలు, మేకలు బలిఇచ్చి నిష్ఠగా పూజలు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా మేడారం సందడి నెలకొంది.

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 20 : సహకార బ్యాంక్‌లు అందిస్తున్న ఉపాధి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగిల్‌విండో వద్ద మంగళవారం జిల్లా కేంద్ర సహకారంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కారును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ సహకార బ్యాంక్ ద్వారా స్వయం ఉపాధి కోసం అందజేస్తున్న రుణ సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి, సెస్ డైరెక్టర్ నారాయణరావు, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దయాకర్‌రావు, నాయకులు లక్ష్మణ్, రాజేందర్, శేఖర్‌గౌడ్, మల్లేశం, గంద్యాడపు రాజు,వహీద్, ఎగదండి స్వామి, బండ రమేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

రేణుకా ఎల్లమ్మకు బంగారు, వెండి పట్టుచీర



పట్టుచీరను చూపిస్తున్న యెల్దిహరిప్రసాద్

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 20: రేణుకా ఎల్లమ్మ తల్లి కోసం బంగారు, వెండితో పట్టుచీరనుతయారు చేసినట్లు నేత కళాకారుడు యెల్ది హరిప్రసాద్ తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన నేతన్న ఆకారం యాదయ్య దంపతులు నెల రోజుల క్రితం రేణుకా ఎల్లమ్మ కోసం బంగారు, వెండితో పట్టుచీరను తయారు చేయాలని ఆర్డర్ ఇచ్చారు. నెల రోజులపాటు శ్రమించి ప్రత్యేకంగా 4 గ్రాముల బంగారం, 365 గ్రాముల వెండితో రూ. 85,516 విలువ చేసే చీరను తయారు చేశాడు. కిలో 150 గ్రాముల బరువుతో ప్రత్యేకంగా డిజైన్లలో మగ్గంపై చీరను తయారు చేసినట్లు యెల్ది హరిప్రసాద్ తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలో మహిళలు ఘనంగా పోచమ్మ బోనాలు తీశారు. సమ్మక్కసారలమ్మ ఉత్సవాలలో భాగంగా మంగళవారం డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలు ఎత్తుకొని పోచమ్మ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సమ్మక్కసారలమ్మల ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు పెద్దపీట

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



నివాళులర్పిస్తున్న ఆది శ్రీనివాస్, గిరిజన నాయకులు

సిరిసిల్ల టౌన్/ కోనరావుపేట, ఫిబ్రవరి 20 : కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం అజ్మీర తండాలో సంత్‌సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నిమ్మపల్లిలో పలువురిని పరామర్శించారు. కోనరావుపేట, ఎగ్లాస్‌పూర్ గ్రామాల్లో కృతజ్ఞత ర్యాలీలో మాట్లాడారు. సంతు సేవాలాల్ ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలు కొనసాగుతున్నాయని, మరో రెండు పథకాలు వచ్చే నెలలో ప్రారంభిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందన్నారు. తన గెలుపునకు సహకరించిన ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. తన కోసం కష్టపడ్డ వారిని గుర్తుంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులతోపాటు కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ పాషా, చందనగిరి గోపాల్, చేపూరి గంగాధర్, మానక సత్యం, పచ్చకాయల ఎల్లయ్య గొట్టె రుక్మిణి, తాళ్లపల్లి ప్రభాకర్, నందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆత్మాభిమానాన్ని కించపరిస్తే ఊరుకోబోం

రాష్ట్రంలో గిరిజనుల ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ఎవరు వ్యవహరించినా ప్రభుత్వ పరంగా ఊరుకోబోమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్టీ సెల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నాయకులు సంతు సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకులు గిరిజనుల సమస్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నాటి నుంచి నేటి వరకు గిరిజనులు కాంగ్రెస్‌కు అండగా ఉంటున్నారన్నారు. అడవిని నమ్ముకున్న గిరిజన బిడ్డలకు పోడు భూములు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంలో నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్నదని గుర్తు చేశారు. సంతు సేవాలాల్ మహరాజ్ సేవలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. వారికి గౌరవం కల్పిస్తూ సేవాలాల్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెలవు దినంగాప్రకటించారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో బీసీ బిడ్డగా గిరిజనుల సమస్యలను నాటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గిరజన తండాలో రాత్రులు నిద్రలు చేశామన్నారు. రాష్ట్రంలో గిరిజనుల ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా ఎవర వ్యవహరించిన ప్రభుత్వ పరంగా ఊరుకోబోమని హెచ్చరించారు. గిరిజనుల హక్కులు, గౌరవాన్ని కాపాడే బాధ్యతను తాము తీసుకుంటామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలో గురుకుల పాఠశాల, కళాశాలలను(స్టేట్ సెలబస్) తీసుకురాడం కోసం ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు వంగ మల్లేశంగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, మాజీ కౌన్సిలర్లు మడుపు శ్రీదేవి, ఆడెపు చంద్రకళ, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు బాస్కర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రాములునాయక్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూక్య గజన్‌లాల్, నాయకులు పాల్గొన్నారు.

అమ్మ భాష అమృతం

- నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

'అమ్మ' అనే కమ్మని మాట బిడ్డ పలికే తొలి పలుకు. మాతృ భాష తల్లి నుంచే బిడ్డకు చేరువవుతుంది. అందుకే మాతృ భాషను తల్లి భాషగా పిలుచుకుంటాం. ప్రతీ మనిషి తనలోనే భావాలు హృదయానికి హత్తుకునే విధంగా సులువుగా, సరళంగా మరేభాషలోనూ చెప్పలేరు. అంతేకాదు తెలుగు భాషలో తన్మయత్వం చెందే పాటలు, చైతన్యం తెచ్చే ఉద్యమ గీతాలు, గిలిగింతలు పెట్టే జానపదాలు, జాతీయాలు, సామెతలు, చలక్తులు, చమత్కారాలు ఇలా ఎన్నో మరెన్నో ఉన్నాయి. అమ్మ ఒడిలోని వెచ్చదనం అక్షరమై ఎదిగిన తెలుగు భాషలాగానే ఏ దేశంలోనైనా ఆయా మాతృభాషలు మనసులను హత్తుకుపోతాయి. ఓనమాలతో మనిషి అవసరమై శోభిల్లుతుంది. మాతృభాష తియ్యదనం తల్లి ప్రేమలా కమ్మగా ఉంటుంది. మాతృ భాషలో ఉన్నత విద్యాభాసం చేస్తే మన యువతి యువకులు మన రాష్ట్రం బయట ఉద్యోగాలకు వెళ్లలేరని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు దొరకవని విదేశాలకు వెళ్లి చదువుకోలేరనే వాదనతో కుట్ర పూరితంగా తెలుగుతోపాటు మాతృభాషలు విధ్వంసానికి గురవుతున్నాయి. కొంత మంది విదేశీ ఉద్యోగాలు సంపాదించుకోవడం కోసం లక్షలాది మందిగా ఉన్న వారిపై ఇంగ్లీష్ బోధనను రుద్దడం ఎంత వరకు సరైందో ఆలోచించాల్సిన అవసరం కూడా ఉంది. మన దేశంలో అనేక భాషలు, మతాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఈ వైవిధ్యంలోనే ఏకత్వం సాధించాల్సి ఉంటుంది. ఇతర దేశాల భాషల కంటే భారతీయ భాషలన్నింటికి చరిత్ర ఉంది. సంపన్నమైన సాహిత్యం ఉంది. అవి పోషించిన సంస్కృతులు ఉన్నాయి. భారత రాజ్యాంగం కూడా జాతీయ భాషలుగా గుర్తించింది. తెలుగు ప్రాచీన భాషగా గుర్తింపు పొందుతుంది.

కొన్ని భాషలకే ప్రాధాన్యం

ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలకే అత్యధిక ప్రాధాన్యం లభించడంతో వేలాది భాషలు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రపంచ భాషల్లో 64 భాషలు వందేళ్ల తరువాత వినిపించకుండా పోతాయని ఇప్పటికే తేలిపోయింది. ప్రస్తుతం ప్రపంచంలో ఏడు వేల భాషలున్నాయి. వందేళ్ల తరువాత 25 భాషలు మాత్రమే ఉపయోగంలో ఉంటాయని ఎన్విరాన్‌మెంట్ సైన్స్ వరల్డ్ వాచ్ అనే సంస్థ తన తాజా నివేదికలో పేర్కొంది. భారతదేశంలో 427 భాషలుండగా వీటిలో అనేక భాషలు అంతరించిపోయాయి. ప్రపంచంలోని మొత్తం భాషల్లో సగం భాషలు ఎనిమిది దేశాల్లోనే వాడుకలో ఉన్నాయి. ప్రాంతీయ భాషలపై నిషేధాలు, యుద్ధాలతో తమ పిల్లలకు మాతృభాషను అందించలేకపోయాయి. తమ మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తు చేసుకోవాలని ఆయా భాషల సాంస్కృతిక వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని యునెస్కో పేర్కొంది. ఏటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రకటించింది. 1999లో యునెస్కో సభ్యత్వ మండలికి ఎన్నికైన బంగ్లాదేశ్ ఈ దినోత్సవ నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదనను యునెస్కో భాషా విభాగం తీర్మానం చేయగా ఇండియా, శ్రీలంక, రష్యా, ఈజిప్ట్, సౌదీ అరేబియా, పాకిస్థాన్, మలేసియా, చిలీ, ఫిలిప్పీన్స్, ఇటలీ, ఇరాన్, ఇండోనేసియా వంటి 28 దేశాలు బలపర్చాయి. ప్రపంచ మాతృభాషా ప్రేమికులు 1999 నుంచి ఫిబ్రవరి 21న మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించింది. 1952లో నాటి తూర్పు పాకిస్థాన్ నేటి బంగ్లాదేశ్‌లోని భాషాభిమానులు తమ మాతృభాష అయిన బెంగాళిని రక్షించుకోవడానికి పోరాటం చేశారు. ఈ పోరాటం ఉద్యమ రూపం దాల్చింది. పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి ప్రయత్నించింది. 1952 ఫిబ్రవరి 21న ప్రభుత్వ దమణకాండలో ఉద్యమకారులు మృతి చెందారు. అందులో అబ్దుల్ బర్కత్, రఫికొద్దీన్ అహ్మద్, షఫియురహ్మాన్ మొదలైన వారున్నారు. అందుకే ఫిబ్రవరి 21న ఈ దినోత్సవాన్ని నిర్వహించాలని బంగ్లాదేశ్ ప్రతిపాదనను యునెస్కో అంగీకరించింది.

తెలుగుకు సుసంపన్నమైన చరిత్ర

ప్రపంచ దేశాల్లోని మాతృభాషల్లో తెలుగు భాషకు సుసంపన్నమైన చరిత్ర. తెలుగుభాషకు 2500 చరిత్ర సంపన్నమైన సాహిత్యం ఉంది. 1968లోనే భారతీయ అధికార భాషా చట్టం సవరణను బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. భాషా విధానానికి ఒక తీర్మాణం కూడా చేసింది. కేంద్ర ఉద్యోగాల నియామకాల పరీక్షల్లో భారతీయ భాషలన్నింటిని ప్రవేశ పెట్టాలని తగు మార్గాలు సూచించాలని డాక్టర్ డీఎస్ కోఠారి అధ్యక్షతన కమిటీ సిఫార్సు చేసింది. కానీ రాష్ట్రంలో తెలుగు భాషను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఉన్న నిబంధనలు పాటించడం లేదు.

తెలుగు భాషకు ప్రాచీన హోదా

ఎందరో తెలుగు భాషావేత్తల కృషితో 2008 అక్టోబరులో తెలుగుకు ప్రాచీన హోదా ఏర్పడింది. గిడుగు రాంమూర్తి పంతులు సవర జాతివారి కోసం పాఠశాలలు పెట్టించాలని ప్రయత్నించారు. భాషా నిఘంటువు, భాషా వ్యాకరణం, వాడుక భాషా ఉద్యమాన్ని నడిపి గిడుగు పిడుగులా పేరుతెచ్చుకున్నారు.

సినారె గీతం

ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా అక్షరానికి నిలువెత్తుగా నిలిచే మన జిల్లాకు చెందిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణరెడ్డి తెలుగు మాధుర్యాన్ని తెలిపే గీతాన్ని అందించారు.

మాతృ భాషను నిర్లక్ష్యం చేయొద్దు

- జూకంటి జగన్నాథం, అధ్యక్షుడు అఖిల భారత తెలంగాణ రచయితల సంఘం



ఇంగ్లీష్ మీడియం చదవడం అంతర్జాతీయంగా బాగానే ఉంటుంది. మాతృభాషను ద్వితీయ శ్రేణిగా మార్చడంతో తెలుగు చదవలేని పరిస్థితులు వచ్చాయి. మాతృభాషలను నిర్లక్ష్యం చేయవద్దు.

మన భాష మన వ్యక్తిత్వం

- డాక్టర్ కందేపి రాణీ ప్రసాద్, బాల సాహితీవేత్త



తల్లి, తండ్రి, ఊరు, బడితో పెనవేసుకుంది మన తల్లి తెలుగుభాష. మన భాషనే మన వ్యక్తిత్వం. మన భాష మనిషిమూర్తివత్వం. భాష మనిషి భావ వ్యక్తీకరణకు రూపం. మాతృభాష ఇతర భాషల కంటే వ్యక్తీకరణలో ప్రధానమైంది.

పాఠశాల నుంచే తెలుగు ఆవశ్యకత

- ఎలగొండ రవి, అధ్యక్షుడు జిల్లా రచయితల సంఘం



మన సంస్కృతికి మూలమైన మాతృభాష తెలుగును పరిరక్షించుకోవాలంటే అందరి కృషి అవసరం. పాఠశాల విద్య నుంచి తెలుగు ఆవశ్యకతను తెలిపి ప్రోత్సహించాలి.

మనిషి జీవనాడి మాతృభాష

- ఆడెపు లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రచయితల సంఘం



మాతృభాష మనిషికి జీవనాడి. అమ్మభాష అంటే చల్లని ఒడి. భాషను మనిషినుంచి వేరు చేస్తే మిగిలేది విధ్వంసమే. పరాయి భాషా మనిషిని పరాధీనం చేస్తుంది. మాతృభాషను అందరం బతికించుకోవాలి.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఎస్‌ఎఫ్‌ఐ టాలెంట్ టెస్టు ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే ఎస్‌ఎఫ్‌ఐ వారిని విద్యారంగంలో ముందుకు తీసుకపోవడానికి చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనీల్‌కుమార్, నాయకులు అమర్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సత్తయ్యను స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం సన్మానించారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నాయకులు గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాములు, వెంకటేశ్, అంజయ్య, బుచ్చాగౌడ్, తిరుపతి, చందు, అనిల్, బాల్‌రెడ్డి, ధర్మేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ పునః ప్రతిష్ఠాపనోత్సవాలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని ఆంజనేయస్వామి ఆలయ పునః ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుడు రాచర్ల రఘురామశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ నెల 22 వరకు ఉత్సవాలు కొనసాగనున్నట్లు చెప్పారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 20 : కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం వివిధ పార్టీల రాజకీయ నాయకులకు ఎన్నికల సామగ్రి కొనుగోలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడతూఊ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వినియోగించే వస్తువులు, ఇతర పరికరాల ధరలపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారంలో భాగంగా వినియోగించే వస్తువులు, పరికరాల ధరలపై కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు దిశనిర్దేశించిన ధరల పట్టికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు గజభీంకార్ రాజన్న, లింగంపల్లి మధుకర్, ఎలిగేటి రాజశేఖర్, ఎండీ ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఎగువ మానేరు నీటిని విడుదల చేయాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 20 : మండలంలోని గూడెం పరిధిలో గల పంట పొలాలకు ఎగువమానేరు నీటిని విడుదల చేయాలని గ్రామ రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ సురేశ్‌కు వినతి పత్రం అందజేశారు. 14 నంబరు నుంచి వెళ్లే కాలువ కింది భూములకు సరిపడా నీటిని విడుదల చేయాలని కోరారు. వరి పొట్ట దశకు వస్తున్న క్రమంలో పంటలు ఎండిపోకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపెల్లి ఎల్లాగౌడ్, శ్రీనివాస్‌రావు, రైతులు నర్సయ్య, ప్రవీణ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలి

చందుర్తి, ఫిబ్రవరి 20: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు సూచించారు. చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూర్బా విద్యాలయం విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో పాలిటెక్నిక్ చదవవచ్చన్నారు. పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చన్నారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థులు పాలిటెక్నిక్‌లో ప్రవేశం కోసం ఈ నెల 15 నుంచి 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధ్యాపకులు శ్రీనివాసరెడ్డి, దశరథం, రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, కేజీబీవీ ప్రత్యేక అధికారిని కల్పన తదితరులు పాల్గొన్నారు.

కొండూరు రవీందర్‌రావుకు సన్మానం

ముస్తాబాద్, ఫిబ్రవరి 20 : జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందరావును సహకార సంఘం చైర్మన్‌లు మంగళవారం ఘనంగా సన్మానించారు. బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా ముస్తాబాద్ పీఏసీఎస్ చైర్మన్ అన్నం రాజేందర్‌రెడ్డి, పోతుగల్ పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఏర్పాటు చేసిన సమవేశం ఏర్పాటు చేశారు. కొండూరి రవీందరావు సారథ్యంలో సహకార సంఘాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు.

అభివృద్ధి పనుల రికార్డులు పూర్తిచేయాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల రికార్డులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పనులు పూర్తయ్యాయని, వాటి రికార్డులు నమోదు కాలేదని అన్నారు. రికార్డులు నమోదు కాకపోవడంతో బిల్లులు నిలిచిపోయాయన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీలు కాథ సమలతమల్లేశం, కరివెద స్వప్నకర్ణాకర్‌రెడ్డి, ముత్యం రెడ్డి, గొట్టెపర్తి పర్శరాం. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, ఏఈ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 20 : బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో రాంరెడ్డిని మంగళవారం పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం, ఎంపీటీసీలు వెలుమ నర్సవ్వబాల్ రెడ్డి, తిరుపతి, బొడ్డు శంకరవ్వ రాములు, పలువురు నాయకులు పాల్గొన్నారు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వేములవాడ, ఫిబ్రవరి 20: వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పావని, డాక్టర్ లహరిక విద్యార్థినులను పరీక్షించి తగు వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పోషకాహార లోపంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి అంజయ్య, ఫార్మసిస్ట్ గౌస్, ఏఎన్‌ఎం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

A VI ANAND FANTASY From the Director of

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,12.30,3.15,5.50,8.30,11.00	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50,1.50,4.50,7.50,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.25,10.45,1.20,4.15,7.15,10.20	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,7.30,10.30	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.05,2.05,5.05,8.05,11.00	Cinepolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45	లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.20,1.20,7.50,10.50	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.40,1.40,4.40,7.40,10.40	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.30,5.25,7.50,10.50	Cinepolis సుధా - శాలిబండ 10.30,1.40,8.00,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.10,4.10,7.10,10.10	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15	టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.40,4.35,7.30,10.25	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
PVR ఎస్‌2 నోము - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30, 1.30,6.30,7.30,9.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30	ఎంటెజర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	పుష్ప 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్‌2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సార్థక్ కమం - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జియా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర/భాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - జమ్మికుంట
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీ రామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
వినాయక్ - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మహేశ్వర 70 - నారాయణపేట్
శ్రీ సాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వసయాంబ - ముక్తిపాడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విక్టోరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
సూర్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణు సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లేశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
మైహోమ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ల

రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మిరాజ్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్గి
కురుబ వెంకటేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మీ వెంకటేశ్వర - దేవదుర్గ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	తాట్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్	శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట	Cinepolis సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కై మాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
PVR ఎస్‌2 నోము - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంటెజర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | BR హైటెక్ - మాదాపూర్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
PRASADS ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కై మాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంటెజర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్‌2 నోము - మల్లాపూర్	Cinepolis సుధా - శాలిబండ	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	INIARA వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల
శ్రీకృష్ణ 70ఎంఎం - ఆలియాబాద్ | SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు | సాయిపూజ 70ఎంఎం - సూరారం | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీటైమ్ - అమీర్‌పేట
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంటెజర్ సినీస్క్వేర్ - నారపల్లి	టివోలి - సికింద్రాబాద్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎస్‌2 నోము - మల్లాపూర్	సుధా - శాలిబండ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	షా షహెన్‌షా - చింతల్
గలేరియా - పంజాగుట్ట	జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం	లక్ష్మీనరసింహ - మియాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరామ - వరంగల్	మల్టిప్లెక్స్ - గద్వాల్	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	యాదగిరి ఎ/సి - గజ్వేల్	రామకృష్ణ ఎ/సి - తొర్రూర్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
ప్రతిమ - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	బాలాజీ 70 - సత్తుపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	సూర్య క.మం. - నెక్కొండ
శివ 70ఎంఎం - కరీంనగర్	విజయభాస్కర్ - భద్రాచలం	ఊర్వశి 70 - గోదావరిఖని	స్వర్ణ క.మం - జనగాం	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	సీతారామ - సంగారెడ్డి
తిరుమల ఎ/సి - నల్గొండ	శాంతి 70 ఎ/సి - పాల్వంచ	సాయిబాబా 70 - షాద్‌నగర్	కాకతీయ 70 - పరకాల	ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి	ఆనంద్ 70 - దేవదుర్గ
శ్రీనివాస - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 - మహబూబాబాద్	లక్ష్మి 70ఎంఎం - తాండూర్	నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల	రాఘవేంద్ర 70 - జన్నారం	పూర్ణిమ - రాయచూర్
నటరాజ్ 70 - ఆదిలాబాద్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్	మహేశ్వరి - జహీరాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల	వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్	విక్టోరీ 70 - మిర్యాలగూడ
మిరాజ్ 70 - రాయచూర్	సీతారామ 70 - ఇల్లందు	మహేశ్వరి - సదాశివపేట	వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి	కమల 70ఎంఎం - భైంస	వసుంధర 70 - భువనగిరి
అశోక 70 - హన్మకొండ	వెంకటేశ్వర - వలిగొండ	శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట	శివసాయి 70 ఎ/సి - ఐజా	మహానంద - లక్సెట్టిపేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో
		సీతారామ - మణుగూరు			


SRI VIJAYA FILMS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ఆర్టీసీ ఏర్పాట్లు పరిశీలించిన ఈడీ


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఈడి పివి మునిశేఖర్

భగత్‌నగర్, ఫిబ్రవరి 20: మేడారం జాతరను పురస్కరించుకుని కరీంనగర్ బస్‌స్టేషన్‌లో ఏర్పాట్లను ఆర్టీసీ ఈడి పివి మునిశేఖర్ మంగళవారం పరిశీలించారు. మేడారం సమ్మక్క క్యాంపులో భక్తులకు ఏర్పాటు చేసిన సదుపాయాలను, అందుబాటులో ఉన్న బస్సులు, భక్తుల రద్దీని పరిశీలించి అధికారులలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీఆర్‌ఎం ఎన్‌సుచరిత, డిప్యూటి రీజినల్ మేనేజర్ ఎస్‌భూపతిరెడ్డి, డిపో మేనేజర్‌లు ఎల్‌మల్లేశం, మల్లయ్య ఉన్నారు.

భూ కబ్జా కేసులో బీఆర్‌ఎస్ నాయకుడి అరెస్టు

- మరో 8 మందిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 20 : నకిలీ ధ్రువపత్రాలు సృషించి, భూఆక్రమణకు సంబంధించిన కేసులో బీఆర్‌ఎస్ నాయకుడు నందెల్లి మహిపాల్‌ను మంగళవారం కొత్తపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నందెల్లి మహిపాల్‌తో సహా చిట్యాల కిష్టమ్మ, గుండ రాజమల్లు, గంగాధర కనకయ్య, నక్క జితెందర్, నక్క పద్మ, తాటిపాముల రాజు, కొత్తకొండ శ్రీను అలియాస్ మైకేల్ శ్రీను, మాజీ కొత్తపల్లి తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌లు నిందితులుగా ఉన్నారు. వీరందరిపై ఐపీసీ సెక్షన్ 467, 468, 471, 420, 386, 506, 120బి రెడ్‌విత్ 34 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ3గా ఉన్న నందెల్లి మహిపాల్‌ను కొత్తపల్లి పోలీసులు ఉదయం అదుపులోకి తీసుకుని సుదీర్ఘ విచారణ అనంతరం సాయంత్రం కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ చేస్తూ జడ్జి ఆదేశాలతో కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో మిగతా 8 మంది నిందితులను కూడా త్వరలో అరెస్టు చేయనున్నట్లు సమాచారం. ఎర్రం కనకారెడ్డి 2008 సంవత్సరంలో సర్వే నెంబరు 776, 777, 778లో 15 గుంటల స్థలాన్ని చిట్యాల కిష్టమ్మ, గంగాధర కనకయ్యతో కలిసి మోసపూర్వకంగా ఎర్రం కనకారెడ్డి అనే వ్యక్తి భూమిని కాజేయాలని నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్‌ను రాజమల్లు పేరిట సృష్టించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నకిలీ సేల్ అగ్రిమెంట్ డీడ్ ఆధారంగా ముందుగా ఎర్రం కనకారెడ్డి పేరిట ఉన్న ఒరిజినల్ అగ్రిమెంట్ డీడ్ ధ్రువపత్రాన్ని వారికున్న అధికార బలంతో రద్దు చేయించినట్లు తెలిపారు. అనంతరం ఆ భూమిని గుండా రాజమల్లు పేరిట రిజిస్ట్రేషన్ చేయించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆ భూమి తదుపరి పక్క జితేందర్, నక్క పద్మలకు విక్రయించారని, వారి నుంచి కొంత భాగం తాటి పాముల రాజుకు, కొత్తకొండ శ్రీను అలియాస్ మైకేల్ శ్రీనుకు విక్రయించే ప్రయత్నం చేశారని తెలిపారు. దీంతో బాధితుడు న్యాయం కోసం కోర్టులో పిటిషన్ వేయగా నందెల్లి మహిపాల్ బాధితుడిని పిలిపించి పిటిషన్ వాపసు తీసుకోవాలని లేదంటే చంపుతానని బెదిరించడమే కాకుండా సమస్య పరిష్కరించేందుకు తనకు 4 గుంటల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశారన్నారు. నిందితులంతా మాజీ తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్‌ను కలిసి అతని సహకారంతో కోర్టులో పెండింగ్ ఉన్నప్పటికీ నిందితుల పేరిట మ్యుటేషన్ చేయించినట్లు తెలిపారు.


నందెల్లి మహిపాల్‌ను కోర్టుకు తీసుకెళ్తున్న రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్

సైన్స్ టాలెంట్ టెస్ట్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 20: నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (దన్గర్‌వాడీ)లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ, డీఈవో అనుమతితో సైన్స్ టాలెంట్ టెస్ట్-24ను నిర్వహించారు. జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం, బయాలజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ ఆఫీసర్ చాడ జైపాల్‌రెడ్డి అధ్యక్షుడిగా వ్యవహరించగా సెక్టోరియల్ ఆఫీసర్ కర్ర అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 18న నిర్వహించిన మండలస్థాయి ఆన్‌లైన్ సైన్స్ టాలెంట్ టెస్టులో గెలుపొందిన 44 మంది విద్యార్థులు జిల్లాస్థాయి టెస్ట్‌లో పాల్గొన్నారని, ఇందులో నుండి నలుగురిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. మొదటి బహుమతిని ఎస్.నాగలక్ష్మి (టిఎస్‌ఎంఎస్‌గంగాధర), రెండవ బహుమతి బి.హర్షిని (జడ్పీహెచ్‌ఎస్ కోరపల్లి), మూడవ బహుమతి బి.నక్షత్ర (జడ్పీపిహెచ్‌ఎస్, కొత్తపల్లి), యు.శ్రీచక్ర గెలుచుకున్నట్లు ప్రకటించారు.

ఎల్‌ఎల్‌బీ ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్,ఫిబ్రవరి20: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో డిసెంబర్ 2023లో నిర్వహించిన ఎల్‌ఎల్‌బీ ఐదవ సెమిస్టర్(రెగ్యులర్, బ్యాక్‌లాగ్)లా ఫలితాలను విడుదల చేసినట్లు మంగళవారం శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్వి శ్రీరంగప్రసాద్ తెలిపారు.యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలన్నారు.



భూకబ్జాను అడ్డుకున్నందుకు దాడి

- కౌన్సిలర్‌పై క్రిమినల్ కేసు నమోదు

జమ్మికుంట, ఫిబ్రవరి 20: ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్ వేస్తుండగా అడ్డుకున్న మాజీ వార్డు సభ్యుడు, అతని సన్నిహితులపై రాడ్డుతో దాడి చేసిన సంఘటనలో కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి మంగళవారం తెలిపారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపల్లిలో కౌన్సిలర్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా బోర్ వేస్తున్నాడని తెలుసుకున్న మాజీ వార్డు సభ్యుడు కొలగాని రాజేందర్ తన సన్నిహితులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నాడు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోర్ ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. అక్కడే ఉన్న కౌన్సిలర్ ఎన్ని రోజులు నన్ను ఇలా టార్చర్ పెడుతారంటూ ఆగ్రహంతో ఇనుప రాడ్డుతో వారిపై దాడి చేశాడు. పలువురు స్వల్ప గాయాలతో తప్పించుకోగా మేడిపల్లి మల్లయ్య తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రెండు నెలల క్రితం కబ్జా విషయమై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడం వల్లే మనసులో పెట్టుకుని హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌గా ఉన్న రవీందర్ ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ఆసుపత్రికి చేరుకుని గొడవకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి దాడులు దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పుణరావృతం కాకుండా చూడాలన్నారు.

● షోకాజ్ నోటీస్‌లు జారీ


జమ్మికుంట 3వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్‌కు జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని చెప్పారు.

దాడి ఘటనలో నలుగురిపై కేసు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువర్గాలు పరస్పరం దాడికి దిగిన సంఘటనలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారిపేట, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్, అక్కపల్లి గ్రామాలకు చెందిన శివరాత్రి బాలకృష్ణ, అతడి బావ బత్తుల కృష్ణంరాజు, మందాటి శ్రీశైలం, మందాటి అశోక్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ మంగళవారం తెలిపారు. మండలంలోని అక్కపల్లికి చెందిన మందాటి శ్రీశైలం, మందాటి అశోక్ ద్విచక్ర వాహనంపై మండల కేంద్రంలోని రెండో బైపాస్ రోడ్‌పై వెళ్తున్నారు. సోమారిపేటకు చెందిన బాలకృష్ణ, బొప్పాపూర్‌లోని కృష్ణంరాజు, లక్ష్మీ బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. రోడ్డు ప్రమాదానికి కారణమని పేర్కొంటూ ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి.

పంచాయతీ సెక్రెటరీ రిమాండ్

గంభీరావుపేట, ఫిబ్రవరి 20: గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ మజీద్‌పై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు. 2022-2023 సంవత్సరంలో గంభీరావుపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పనిచేసిన సమయంలో మజీద్ రికార్డులు ఫోర్జరీ చేసినట్లు విజయలక్ష్మణ్ ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఇంటి నంబరు 4-1-100కి అదనంగా ఇంటి నంబరు 4-1-100/1 సృష్టించి రికార్డులను తారుమారు చేశాడన్నారు. రికార్డులు ఫోర్జరీ చేసినందుకు పంచాయతీ సెక్రెటరీ మజీద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.







బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఫిబ్రవరి 20 : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధంగా ఉన్న బద్దిపోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బద్దిపోచమ్మ అమ్మవారికి బోనం చెల్లించేందుకు భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి.

రాజన్న హుండీ ఆదాయం కోటి 77 లక్షలు

వేములవాడ: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఖజానాకు హుండీ రూపంలో ఒక కోటి 77లక్షల పైచిలుకు ఆదాయం సమకూరింది. 13 రోజుల వ్యవధిలో భక్తులు శ్రీ స్వామివారి హుండీలలో సమర్పించిన నగదు, బంగారు, వెండి కానుకలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో గట్టి బందోబస్తు మధ్య మంగళవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఒక కోటి 77 లక్షల 74 వేల, 752 రూపాయల నగదు, 284 గ్రాముల 253 మిల్లిగ్రాముల బంగారం, 11 కిలోల, 300 గ్రాముల వెండి లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ ఈఓ డి కృష్ణప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ఏఈఓలు ఎస్ హరికిషన్, జయకుమారి, బి శ్రీనివాస్, పి నవీన్, ఆలయ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.


బోనంతో బారులు తీరిన భక్తులు

పెండింగ్‌లో ఉన్న కార్మికులు జీతాలు చెల్లించాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బండారి శేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఆసుపత్రి ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 306 జీవో ప్రకారం కార్మికులకు రూ. 16000జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికలకు సక్రమంగా జీతాలు రావడం లేదని ఆరోపించారు. కరీంనగర్‌లో రెండు నెలలు, హుజురాబాద్‌లో నాలుగు నెలలుగా కార్మికలు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికులు ఇంటి అద్దె, నిత్యవసర వస్తువులు తెచ్చుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ విషయమై కాంట్రాక్టర్‌ను సంప్రదిస్తే 2023 జూలై నుంచి ప్రభుత్వ బడ్జెట్ విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బడ్జెట్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పి అరుణ్, ఉపాధ్యక్షురాలు ఎన్ శారద, అలీమ్, అంజలి, శంరమ్మ, నరేష్, రాకేశ్, శ్రీను, రవిప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పదివేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. స్కాలర్‌షిప్ భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని, వాటిని విడుదల చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ప్రైవేటు ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్‌లో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. అవి ఆత్మహత్యలు కాదని, ప్రభుత్వ హత్యలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు, రాష్ట్ర లా ఫోరం కన్వీనర్ నక్క ప్రమోద్, నితీష్, అనూష, మధు, బామండ్ల నందు, శ్రీవర్ధన్, నాగరాజు, అనూష, వంశీ, అరుణ్, సాయికృష్ణ, యోగేశ్, ప్రదీప్, అబ్దుల్ పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన కొండగట్టు


భక్తుల క్యూలైను

మల్యాల, ఫిబ్రవరి 20: కొండగట్టు ఆంజన్న క్షేత్రం మంగళవారం వేలాది భక్తులతో కిక్కిరిసింది. సోమవారం రాత్రికే కొండపైకి చేరుకున్న భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. అంజన్న దర్శనం అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా కొనసాగింది.

ఎస్‌యూకు రూ.20 కోట్ల కేంద్ర నిధులు

- ఉప కులపతి ఎస్.మల్లేశ్


ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వీసీ మల్లేశ్

గణేశ్‌నగర్, ఫిబ్రవరి20: శాతవాహన విశ్వ విద్యాలయానికి ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకం కింద రూ.20 కోట్లు మంజూరయ్యాయని ఉప కులపతి ఎస్.మల్లేశ్ ప్రకటించారు. మార్చి 2022లో విశ్వవిద్యాలయానికి యూజీసీ 12(బి) హోదా సాధించామని తెలిపారు. మంజూరైన 20 కోట్ల నిధుల్లో 10 కోట్ల రూపాయలు భవనాలకు, 6 కోట్ల రూపాయలు నూతన ఆవిష్కరణలకు, 4కోట్లు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కోసం వినియోగిస్తామని వివరించారు. మంగళవారం ప్రధాని మోదీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప కులపతి మల్లేశ్, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయానికి నిధులు విడుదల చేసిన ప్రధానమంత్రి మోదీకి, రాష్ట్ర ప్రభుత్వానికి వీసీ కృతజ్ఞతలు తెలిపారు.

రెన్యూవల్ కాని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 20: ప్రభుత్వ పరంగా రెన్యూవల్ కాని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, పొల్యూషన్ అనుమతులు లేకుండా, స్థానికంగా డాక్టర్లు ఉండడం లేదని ఆరోపించారు. డాక్టర్లు లేకున్నా సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ పేర్లతో ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. కన్సల్టేషన్ వైద్యులతో పలు రకాల పరీక్షలు చేపిస్తూ, ఐసీయూ, జనరల్ రూములు, వెంటిలేటర్ చార్జీల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, గతంలో అనుమతి తీసుకున్న ఆసుపత్రులు రినివల్ చేసుకోలేదని ఆరోపించారు. దీనిపై నిజ నిర్ధారణ కమిటీ వేసి నిబంధనలు పాటించని ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు లక్పతి, నగర ప్రధానకార్యదర్శి రవీందర్‌నాయక్, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 20: మండలంలోని కనుకులగిద్దె గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి గాయపడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తాళ్లపల్లి అశోక్‌గౌడ్ తాటి చెట్టు ఎక్కి కల్లు తీస్తున్న క్రమంలో మోకు జారటంతో కిందపడ్డాడు. గమనించిన స్థానిక తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


రాజేశం(ఫైల్)

ఎండపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చెల్పూరి రాజేశం(53) అనే రైతు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందాడు. ధర్మపురి సీఐ, వెల్గటూర్ ఎస్‌ఐ కథనం ప్రకారం.. సూరారం గ్రామానికి చెందిన రాజేశం తన వ్యవ సాయ భూమిలో మక్క సాగు చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం వరకు పొలంలోనే పనులు చేసుకున్నాడు. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో మక్కకు నీరు పారేందుకు రాత్రి మోటర్ వేసి అడవి పందుల బెడద నుంచి మక్కను కాపాడుకునేందుకు పొలం చుట్టూ విద్యుత్ తీగలు అమర్చాడు. మంగళవారం ఉదయమే పొలం వద్దకు వెళ్లిన రాజేశం కాలుకు విద్యుత్ తీగ తగలడంతో షాక్ కొట్టి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమయం దాటినా ఇంటికి రాకపోవడంతో అనుమానంతో రాజేశం కొడుకు పొలం వద్దకు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెంది ఉన్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోడ దూకి పారిపోయిన గురుకుల విద్యార్థి

- క్షేమంగా ఇంటికి చేరిన విద్యార్థి

వెల్గటూర్, ఫిబ్రవరి 20: కోటిలింగాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నిర్వహిస్తున్న స్తంభంపల్లి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర బీసీ గురుకుల పాఠశాల నుంచి ఓ విద్యార్థి మంగళవారం గోడ దూకి పారిపోవడం కలకలం రేపింది. పెగడపెల్లి మండలం నంచర్లకు చెందిన సాయిని జానకిరాం అనే 8వ తరగతి విద్యార్థి మధ్యాహ్న సమయంలో పాఠశాల ప్రహరీ దూకి పారిపోయాడు. హాజరు తీసుకునే సమయంలో విద్యార్థి లేకపోవడంతో గమనించిన పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ప్రిన్సిపల్ రాజేశం, సిబ్బంది విద్యార్థి కోసం వెతకడం ప్రారంభించారు. పాఠశాల నుంచి తమ కొడుకు పారిపోవడం పట్ల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మూడు గంటల తరువాత సదరు విద్యార్థి రాజారాంపల్లి బస్ స్టాండ్‌లో ఉన్నాడనే సమాచారం తెలవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థి పారిపోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. చివరికి విద్యార్థి క్షేమంగా నంచర్లలోని తమ ఇంటికి చేరుకోవడంతో కథ సుఖాంతం అయింది. కాగా జాతరకు వెళ్లాలని విద్యార్థి పారిపోయినట్లు ప్రిన్సిపాల్ రాజేశం తెలిపారు. కానీ సహచర విద్యార్థులు దాడి చేయడంతో తట్టుకోలేక తమ కొడుకు పారిపోయి ఇంటికి వచ్చాడని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

జన జాతరకు వేళాయె..

నేటి నుంచి మేడారం కుంభమేళా ప్రారంభం

» నేడు గద్దెకు చేరుకోనున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు » నాలుగు రోజుల పాటు పూజలందుకోనున్న వనదేవతలు



మేడారం జాతరకు తరలివస్తున్న భక్తులు



కన్నెపల్లి నుంచి జంపన్నను గద్దెపైకి తీసుకొచ్చి ప్రతిష్టిస్తున్న వడ్డెలు



మేడారం దారిలో వాహనాల బారులు..



మంగపేట మండలం కమలాపురం నుంచి ఎడ్లబండ్లపై జాతర కొస్తున్న భక్తులు



సారలమ్మ గద్దె



సమ్మక్క గద్దె



వరంగల్, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మేడారం జనారణ్యం అవుతోంది. వనదేవతల ఆగమనానికి వేళవుతుండటంతో భక్తులతో మేడారం పోటెత్తుతోంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అద్భుత క్షణాలు బుధవారం సాక్షాత్కరించనున్నాయి. తొలిరోజు సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో మేడారం జనగుడారమవుతోంది. ఎడ్లబండ్లు, కాలి నడకన, కార్లు, ఆటోలు, జీపులు, బస్సుల్లో భక్తులు మేడారం చేరుకుంటున్నారు.

నేటి నుంచి జాతర

తెలంగాణ కుంభమేళాగా పిలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. రెండేళ్లకోసారి మాఘశుద్ధ పౌర్ణమిన రోజైన బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజుల పాటు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని దట్టమైన అరణ్యంలోని మేడారంలో జరిగే ఈ మహాజాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. పూర్తిగా ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో జరిగే ఈ జాతరలో ప్రకృతే దైవంగా.. వనదేవతల స్మారకార్థం నిర్మించిన కర్రల వద్దే పూజలు నిర్వహిస్తారు. వనదేవతలకు పసుపు, కుంకుమ, ఒడి బియ్యం, ఎదుర్కోళ్ల తో పాటు బంగారాన్ని (బెల్లం) మొక్కుగా చెల్లిస్తారు.

గద్దెపైకి చేరిన జంపన్న

జాతర నేపథ్యంలో సమ్మక్క తనయుడు జంపన్న కన్నెపల్లి నుంచి మంగళవారం రాత్రి 8గంటలకు జంపన్న వాగు ఒడ్డునున్న గద్దెకు చేరుకున్నారు. పోలెబోయిన వంశీయులు పూజారి సత్యం ఆధ్వర్యంలో పగిడె రూపంలో ఉన్న జంపన్నను గద్దెపై కొలువుదీర్చి పూజలు చేశారు.

నేడు గద్దెకు చేరనున్న సారలమ్మ

జాతర తొలిరోజున కన్నెపల్లి ఆడపడుచు సారలమ్మ గద్దెపైకి రానుంది. సారలమ్మ కొలువైన పల్లె కన్నెపల్లిలో బుధవారం ఉదయమే ప్రధాన పూజారి కాక సారయ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సారయ్యతోపాటు మిగతా పూజారులు ఆలయాన్ని శుద్ధి చేసి అలికి ముగ్గులతో అలంకరిస్తారు. సాయంత్రం ఆలయంలో ఆదివాసీ పూజారులు రహస్య పూజలు జరుపుతారు. ఈ సమయంలోనే పూజారి సారయ్యను సారలమ్మ ఆవహిస్తుంది. సారయ్యకు పూనకం రావడంతో ఆలయం నుంచి గద్దెల వైపు పూజారులు సారలమ్మను తీసుకవ స్తారు. కన్నెపల్లి మీదుగా తన తమ్ముడు జంపన్నను పలకరిస్తూ జంపన్నవాగును పూజారులు దాటుతారు. ఈ సమయంలోనే శివసత్తుల పూనకాలతో భక్తుల పుణ్యస్నానాలతో జంపన్నవాగు పులకరిస్తుంది. కన్నెపల్లి నుంచి మేడారంలో ఉన్న సమ్మక్క ఆలయానికి సారలమ్మ చేరుకుంటుంది.



వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

పగిడిద్దరాజు, గోవిందరాజుల రాక

మంగళవారం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు మేడారం బయలుదేరారు. ఆదివాసీలు కాలినడకన పగిడిద్దరాజును పడిగె రూపంలో తీసుకుని బుధవారం సాయంత్రానికి మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకుంటారు. ఇక పగిడిద్దరాజు తమ్ముడు గోవిందరాజులు కూడా బుధవారమే ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి బయలుదేరి, మేడారం చేరుకుంటారు. సమ్మక్క ఆలయంలో ముగ్గురికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం రాత్రి 8గంటలకల్లా మేడారంలోని గద్దెలపైకి చేరుకుంటారు. దీంతో తొలిరోజు జాతర అట్టహాసంగా ప్రారంభం అవుతుంది.

23న మొక్కులు

జాతరలో మూడోరోజు శుక్రవారం గద్దెలపై సమ్మక్క, సారలమ్మల తోపాటు పగిడిద్దరాజు, గోవిందరాజులు చేరుకోవటంతో భక్తులు రాత్రి పగలు తేడా లేకుండా మొక్కులు చెల్లించేందుకు బారులు తీరుతారు. 23వ తేదీ శుక్రవారం వనదేవతలకు మొక్కులు చెల్లింపులు చేస్తారు. తీరొక్క మొక్కులతో వనదేవతలను శరణ కోరుతారు.

22న సమ్మక్క ఆగమనం

జాతరలో రెండోరోజైన గురువారం 22న మేడారంలోని చిలుకలగుట్టపై రహస్య ప్రాంతంలో సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కిష్టయ్యతో పాటు వడ్డెలు మునిందర్, బొక్కయ్య ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని ప్రధాన పూజారి కిష్టయ్య చిలుకలగుట్టపై నుంచి కిందకు వస్తున్న క్రమంలో ములుగు ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపి సమ్మక్క రాకను స్వాగతిస్తారు. ఆ సమయంలో కోట్లాది భక్తుల జయజయ నినాదాలతో మేడారం హోరెత్తుతుంది. సమ్మక్క ఆగమనంతో దారి పొడువునా వేలాది మేకలు, గొర్రెలు, కోళ్ల తలలు తెగి రక్తం చిందిస్తాయి. పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో రాత్రి 10గంటల కల్లా సమ్మక్క గద్దెకు చేరుకోవటంతో మహాజాతర తుది ఘట్టానికి చేరుకుంటుంది.

24న వనప్రవేశం

జాతరలో చివరి రోజైన నాలుగో రోజు శనివారం సాయంత్రం 6గంటలకు సమ్మక్క తిరిగి చిలుకలగుట్టకు తిరుగు ప్రయాణం అవుతుంది. సమ్మక్క వన ప్రవేశంతో సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా వారి స్వగ్రామాలకు పయనం అవుతారు. దీంతో జాతర ముగుస్తుంది.



జూనియర్ కళాశాలలో వీడ్కోలు హంగామా



రుద్రంగిలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 20 : గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఫేర్‌వెల్, కళాశాల వార్షికోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, సిరిసిల్ల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్‌రావు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ వెంకటి నాయక్ ఉన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థుల వీడ్కోలు సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ పులి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి మోహన్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం క్రీడాదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల సందర్భంలో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ ముఖ్యమన్నారు. ఏవైన సందేహాలు ఉంటే అధ్యాపకుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కుమారస్వామి, అధ్యాపకులు మల్లారెడ్డి, లక్ష్మణ్, యాదగిరి, శంకరయ్య, రాజు, ప్రభాకర్, జీవన్‌బాబు, శ్రీనివాస్, దేవరాజు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

ముస్తాబాద్, ఫిబ్రవరి 20 : నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కావడం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతోందని బీజేపీ మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ అన్నారు. మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూం ఇళ్లలో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి అయోధ్య రాముడి ఫొటోలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిట్నేని శ్రీనివాస్‌రావు, మల్లారపు సంతోష్‌రెడ్డి, సుద్దాల స్వామి, బోయిని వేణు, రాంప్రసాద్, దారం రాజేశ్, విష్ణు, మహేశ్, వినయ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన తీర్మానం చారిత్రాత్మకం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 20: శాసనసభలో కులగణన తీర్మానం చారిత్రాత్మకమని కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఎలగందుల ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణల చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నాయకులు ఒగ్గు రమేష్ జెట్టి మల్లేశం, జమాల్, మామిడి నరేష్, కాసుపాక రమేష్, బదుగు లింగం, నేరెళ్ల విజయ్, ఎలుక అనీల్‌కుమార్. ముజాఫర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి వీరంగం

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 20: సిరిసిల్ల పాతబస్టాండ్‌లో ఓ యువకుడు మద్యం మత్తులో వీరంగం సృష్టించాడు. మంగళవారం సిద్దిపేటకు చెందిన యువకుడు అతిగా మద్యం తాగి ఆర్టీసీ బస్సు ఎక్కాడు. బస్సులో ఉన్న ప్రయాణికుల వద్ద సెల్‌ఫోన్ లాక్కున్నాడు. ప్రయాణికులు యువకుడికి దేహశుద్ధి చేశారు. అనంతరం బస్సులో నుంచి కిందికి దించేయడంతో బస్సు బయల్దేరింది. ఆ తరువాత ప్రయాణికుల దాడికి నిరసనగా ఆ యువకుడు సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి ఉరేసుకోనేందుకు యత్నించాడు. విషయం తెలుసుకున్న సిరిసిల్ల టౌన్ ఎస్సై మల్లేశం యువకుడిని జిల్లా ఆస్పత్రికి తరలించారు.

శిక్షణ పొందారు.. కొలువులు కొట్టారు

- జిల్లాలో 79 మంది కానిస్టేబుళ్లుగా ఎంపిక
- నేటి నుంచి తొమ్మిది నెలలు శిక్షణ



ఎంపికైన ట్రెయినీ కానిస్టేబుళ్లతో ఎస్పీ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 20: జిల్లాలో పోలీస్ నియామకాలకు సంబంధించి అభ్యర్థులకు ఇచ్చిన శిక్షణ సత్ఫలితాలిచ్చింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శారీరక దారుఢ్య పరీక్షలు, ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు మూడు నెలలు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో దాదాపు 750 మంది నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు. ఇందులో జిల్లా నుంచి 79 మంది యువతీయువకులు కానిస్టేబుళ్లగా ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో 31 మంది పురుషులు, 26 మంది మహిళలు (సివిల్ కానిస్టేబుళ్లు) ఉన్నారు. మిగతా 48 మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఇందులో తొమ్మిది మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరందరికి రాష్ట్రపోలీస్ అకాడమీతోపాటు ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలో ట్రెయినింగ్ సెంటర్‌లలో తొమ్మిది నెలల శిక్షణ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ట్రెయినీ కానిస్టేబుల్‌లను ఎస్పీ అఖిల్‌మహాజన్ అభినందించారు. యువ ఫౌండేషన్ ప్రతినిధి రాజశేఖర్‌ను సన్మానించారు. అనంతరం శిక్షణకు వెళ్తున్న ట్రెయినీ కానిస్టేబుళ్లకు ఏఎస్పీ చంద్రయ్య దిశానిర్దేశం చేశారు.

వివిధ అంశాలపై అవగాహన కల్పించాం

- అడిషనల్ ఎస్పీ చంద్రయ్య

జిల్లాలో వందలాది మంది నిరుద్యోగ యువతీయువకులకు శిక్షణ ఇచ్చాం. వివిధ అంశాలపై అవగాహన కల్పించాం. విజయం సాధించే విధంగా యువతీ, యువకులను తయారు చేశాం.

ఐదేళ్లుగా శిక్షణ ఇస్తున్నాం

- జి.రాజశేఖర్, యువ ఫౌండేషన్

నేను కానిస్టేబుల్‌గా పనిచేస్తూనే పోలీస్ శాఖలో చేర్పించేందుకు నిరుద్యోగ యువతీ యువకులకు ఐదేళ్లుగా శిక్షణ ఇస్తున్నా. ఇందుకు వేములవాడలో యువ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశాం. ఇందులో ఇప్పటి వరకు 2 వేల మందికి శిక్షణ ఇచ్చాం. వీరిలో ఈసారి 21 మందితోపాటు మొత్తంగా దాదాపు 200మంది కానిస్టేబుళ్లగా ఎంపికయ్యారు.

కూలీ పనిచేస్తూ శిక్షణ తీసుకున్నా

- కోడం గంగరాజు, ఎదురుగట్ల ఏఆర్ ట్రెయినీ కానిస్టేబుల్



నేను నిరుపేద కుటుంబం నుంచి వచ్చాను. డిగ్రీ వరకు చదువుకున్నాను. ప్రతీ రోజు కూలీ పనిచేస్తూనే యువ ఫౌండేషన్‌లో శిక్షణ తీసుకున్నా. శిక్షణ ఫలితంగా ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం

- పులి అరవింద్, వేములవాడ ఏఆర్ ట్రెయినీ కానిస్టేబుల్



కుటుంబసభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంది. మరోవైపు వేములవాడలో గత ఆరు నెలలుగా యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ నా విజయానికి కారణమైంది.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

- వైభవంగా మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రస్నానం

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 20: జిల్లా కేంద్రంలోని మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఉదయం మహాపూర్ణాహుతి, చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నేత్రపర్వంగా శ్రీపుష్పయాగం, ద్వాదశారాధన, సప్తావరణాలు, ధ్వజావరోహణ, ఏకాంతసేవ నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కుటుంబసభ్యులు, వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఈఓ ఉడుతల వెంకన్న, అర్చకులు లక్ష్మీనారాయణాచార్యులు, నాగరాజాచార్యులు, ఎసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పురుమల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కటకం వెంకటరమణ, నార్ల కార్తీక్, వేదపండితులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

● **నేటి శోభాయాత్రలో పాల్గొని తరించాలి**

- మంత్రి పొన్నం ప్రభాకర్

అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాము. వేద పండితులు, అర్చకులు, ఈవో, సిబ్బంది, దాతలు, సేవకులు, పలు సంస్థల బాధ్యులు విజయవంతానికి కృషి చేశారు. వారందరికి కృతజ్ఞతలు. బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి మార్క్‌ఫెడ్ గ్రౌండ్ నుంచి జరిగే శ్రీవారి శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి.

28న ఆసాములు, కార్మికుల మహాధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 20: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమల్లో పని చేస్తున్న ఆసాములు, మర మగ్గాల కార్మికులతోపాటు అనుబంధ రంగాల కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పించాలని ఈ నెల 28న సిరిసిల్లలో మహాధర్నాను నిర్వహించనున్నట్లు సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, అసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ ప్రకటించారు. సిరిసిల్ల పట్టణం గణేష్‌నగర్‌లో మంగళవారం పవర్‌లూం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆసాములు, కార్మికులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్‌లు ఇవ్వడంతోపాటు గతంలో పెండింగ్ బకాయిలను విడుదల చేస్తేనే వస్త్ర పరిశ్రమకు కొంత సంక్షోభం నుంచి గట్టెక్కే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వస్త్ర పరిశ్రమలలో పని చేస్తున్న ఆసాములు, మర మగ్గాల కార్మికులతోపాటు అనుబంధ రంగాల కార్మికులు, వ్యాపారులతో పెద్ద ఎత్తున ఈ నెల 28న సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో మహాధర్నా చేపట్టనున్నట్లు చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జూనియర్ కళాశాల మైదానం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. తంగళ్లపల్లి మండల ఆసాముల సంఘం అధ్యక్షుడు గోనే పర్శరాములు, నాయకులు కోడం సుభాష్, పోరండ్ల శ్రీనివాస్, సత్తయ్య, శ్రీనివాస్, ఒగ్గు గణేష్, గోవిందు కనకయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

కోనరావుపేట, ఫిబ్రవరి 20 : కోనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం టాలెంట్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ టాలెంట్ టెస్టుల వల్ల విద్యార్థుల ప్రతిభతోపాటు వారిలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాగర్, ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్, ఉపాధ్యాయుడు కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కోనరావుపేట, ఫిబ్రవరి 20 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్, కల్చరల్ డే 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థి దశలో లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు భూమేష్, శ్రీనివాస్, సుధాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

దమ్మన్నపేట పాఠశాల వార్షికోత్సవం

గంభీరావుపేట, ఫిబ్రవరి 20 : గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో 11వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల అభివృద్ధికి పట్టుదలతో కృషి చేస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

రుద్రంగి, ఫిబ్రవరి 20: రుద్రంగి మండలం మానాలలో రైతు వేదికలో పంటల సాగుపై రైతులకు పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం అవగాహన కల్పించారు. ఏఈవో విజయ్, రైతులు లచ్చిరెడ్డి, మహేష్, గంగాధర్, స్వామి తదితరుఉల పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలోని మోహినికుంటలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయం జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం సందర్శించారు. గ్రామీణ భాగస్వామ్య విశ్లేషానాత్మక తులనం ప్రిఫరెన్స్ ర్యాంకింగ్ కాలానుగుణ పట్టిక సీజనల్ క్యాలెండర్ సమస్యల చెట్టు తదితర అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. అగ్రికల్చర్ విద్యార్థులు ప్రియాంక, సంగీతరాణి, శర్వాణి, సాయి, హర్షిత, ఏవో వెంకటేశ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్వకుంట్ల శ్రీనివాస్‌రావు, గ్రామ అధ్యక్షుడు నారాయణోజు సతీశ్, లింగారెడ్డి, కల్వకుంట్ల ప్రవీణ్‌రావు, పల్లాటి మహేశ్,రాజం భూమరాజు, మల్లేశ్, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు యువకుల కృషి

కోనరావుపేట, ఫిబ్రవరి 20: మండలంలోని సుద్దాల గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎంపీటీసీ కాశవేని మమత, మహేష్ ఆధ్వర్యంలో యువకులు కృషి చేస్తున్నారు. గ్రామంలో రూ.2లక్షలతో సీసీ కెమెరా ఏర్పాటుకు యువకులు, అన్ని కుల సంఘాల నాయకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబోజ లక్ష్మీనారాయణ, కచ్చకాయల మహేష్, రాజు, కొంటెల్లి రాజయ్య, మల్లేశం, కూరబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయానికి విరాళం

కోనరావుపేట, ఫిబ్రవరి 20 : మండలంలోని మల్కాపేటలో నూతనంగా చేపట్టనున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ ఆరె లత మహేందర్ రూ.50 వేలు మంగళవారం విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి మరో కొంతమంది దాతలు ముందుకు రావాలని కోరారు.